లెక్కకట్టబోయి చేతకాక మానేసి ఓ రెండు వందలైనా అవుతుందనే ధృఢనిశ్చయానికి వచ్చింది. అంత డబ్బే! అసలు శకుంతల పెళ్ళయిన మొదట్లో తనని శేషగిరి తిరుపతికి ఊటీకి కాకుండా ఏ కంకటాల వారి కొట్టుకో తీసుకువెళ్తే ఎక్కువ సంతోషించేది. అదంతా గుర్తొచ్చి 'నాకు ఆ డబ్బుపెట్టి అహ్మదాబాదునుంచి ఓ మంచి పట్టుచీర తీసుకురండి' అని కోరింది శకుంతల శేషగిరిని.

'నేను వెళ్తున్నది అహ్మదాబాదుకాని ధర్మవరంకాదు అమ్మడూ' అని గుర్తు చేశాడు.

'అన్నట్టు అహ్మదాబాదుకదూ. కాలికో మిల్స్, శక్తిమిల్స్ ఇంకా చాలావున్నాయిగా అక్కడ. మంచి కాటన్ చీరలు దొరుకుతాయి. కంపెనీ దగ్గరకెళ్ళి తెచ్చుకుంటే చవగ్గా ఇస్తారని చెప్పింది మా గుజరాతీ ఫ్రెండు' అని శకుంతల అంటే శేషగిరికి చిన్నప్పుడు వాళ్ళ స్నేహితులు ఐస్‌ఫ్రూట్ కంపెనీల్లో ఐస్‌ఫ్రూట్లు వుత్తినే ఇస్తారని చెప్పడం, అది విని ఆశతో తను వెళ్తే వాళ్ళు తన్ని గేటులోపలికే రానివ్వక పోవడం గుర్తుకువచ్చి నవ్వొచ్చింది.

'నేనేదో చీరలు తెండీ అంటే నవ్వుతారేం. ఎప్పుడోగాని అడగనే అడగను' అని చిన్నబుచ్చుకుంది శకుంతల.

'చీరలెప్పుడూ వున్నవేగా!' అని ఆపైన "చేయిచేయి కలపరావె హాయిహాయిగా అహ్మదాబాదుపోయి వత్తాం జోరుజోరుగా' అంటూ పాటందుకున్నాడు శేషగిరి. శకుంతల గిలగిల్లాడింది. తేరుకున్నాక

'నే నెప్పుడూ అడగటమే కనిపిస్తుంది కాని మీరు కొనడం కనిపించదు అంటూ అనుకోకుండా దెబ్బలాటకి నాంది పల్కింది.

'క్రితం నెల రెండొందలుపెట్టి చీర కొనుక్కోలా?' ఆశ్చర్యపోయాడు శేషగిరి.

'అది పట్టుచీర కదా! కాటన్‌ది కొని ఎన్నాళ్ళయింది?' యిగాల్లైంది సుమా అని గుర్తుచేస్తూ.

'రెండు నెలల క్రితం కొనుక్కున్న చీరలమాటో?'

'అవి అత్తగారు కొన్నవి'

'మూడు నెలల క్రితం కొన్న వెంకటగిరి చీర?'

'అది మా అమ్మమ్మగారు కొన్నది.'

'ఆవిడకి డబ్బిచ్చిం దెవరో?'

'చిన్నప్పుడు సినిమాలకి ఆవిడ దగ్గర డబ్బు అప్పు చేసేవారేమో తీర్చారు.'

'బాసుంది. గత మూడు నెలల్లో కొన్న చీరెలెన్ని? తగలేసిన డబ్బెంత?'

'చీరలు రెండు. డబ్బు రెండొందలు.'

శేషగిరి తల పట్టుకున్నాడు. శేషగిరికి ఏవరైనా లెక్కలు తప్పు చేస్తే తలకాయ నొప్పొస్తుంది. శకుంతలకి తను చేస్తేనే తల నొప్పొస్తుంది; తప్పులుకాదు; లెక్కలు. శేషగిరి శకుంతలకి లెక్కలు నేర్పటానికి ప్రయత్నించక పోలేదు. ఓ సారి శేషగిరి




నిజమైన మగ-పురుషుని యొక్క వి-ఆకృతి శరీరము

విప్లవాత్మకమైన క్రొత్త బుల్‌వర్కర్ 2 సాంప్రదాయ సాంకేతికముల తన్న మూడు రెట్లు కండరములను పెంచుతుంది!

రోజుకు 5 నిమిషాలు మాత్రమే

రెండు వారాలు ప్రయత్నించి చూస్తే దాని ఫలితం మీకు ఆశ్చర్యం, ఆనందం చేకూర్చుతుంది. కాని దానికి ఖర్చులేదు.

ఇప్పుడు రెండూ ఒకటిగా జోడించ బడిన సమాన అనుపాతము/సమాన బలవర్ధనము అనే కండరములను తయారు చేయు సూత్రములతో గృహమునందు చేసిన, ఫలితాన్ని నిరూపించుచున్న వ్యాయామ దారునికి కృతజ్ఞతలు. మీరు కూడ క్రొద్ది నిముషాలు చేసి, శక్తివంతమైన బలవర్ధకమైన మగ-పురుషుని వి-ఆకృతి శరీరాన్ని నిర్మించు కొనండి, అనుకోకుండ మీకు దృఢమైన ఆకారం వస్తుంది.

మొట్ట మొదట రోజునే మీరు బుల్‌వర్కర్ ప్రత్యేకమైన పవర్ మీటర్ సహాయంతో ఎంత శక్తి పెరిగినది చూడండి. వారానికి 4% పెరుగుదల ఆ విధంగా మూడు నెలలలో 50% పెరుగ వచ్చును. మరియు మీ వయస్సు 16 నుండి 60 సంవత్సరముల మధ్య వుండి, మంచి ఆరోగ్యం కలిగి ఉన్నట్లయిన ప్రస్తుతం వున్న శక్తి కన్న రెండు రెట్లు శక్తిని పొందవచ్చును, రోజుకు 5 నిమిషాలు శక్తిని పొందవచ్చును

2 వారాలు చేయండి, అద్దంలో చూచుకోండి, టేప్‌తో కొలిచి చూడండి. గ్యారంటీగా మీరు చక్కని ఫలితాన్ని చూడగలుగుతారు. చేతులు, భుజములు, ఛాతీ, పొట్ట, కాళ్ళు మరియు నడుం చైతన్యవంతమైన క్రొత్త శక్తి అధిక్యత పొంది దృఢంగా, గట్టిగా, బలంగా తయారవుతాయి. కాని దనికి అయ్యే ఖర్చు ఒక్క పైసా కూడ కాదు ప్రపంచములో అనేక కోట్ల ప్రజలతో నిరూపించ బడినది. శ్రమలేని 14-రోజులు ఇంటిలో ప్రయత్నించి చూచుటకు గల ఆఫర్‌కు, పూర్తి వివరములకు కూపనును, నేడే పంపండి.

ఉచితం ఈ కూపను నేడే పంపించండి

దయ యుంచి శక్తిమంతమైన కండరములు ENG/319 Tel గల మగ పురుషుని వలె పెంచుటకు బుల్ వర్కర్ గ్యారంటీ పద్ధతి గల పూర్తి వివరములను పంపండి. S.W. 13

పేరు ..................................

చిరునామా ..................................

.................................. వయస్సు ......

BULLWORKER SERVICE
15 Mathew Road, Bombay 4

దయయుంచి మీ అక్షరాలు ఇంగ్లీషులో వ్రాయండి

